# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ బంద్ అయితది



రాంపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

- 3 గంటల కరెంట్ కావాల్నా, 24 గంటల కరెంట్ కావాల్నా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి, నవంబర్ 24 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ బంద్ అయితదని బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. పంటలకు సరిపడా 24 గంటల పాటు కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాల్నా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 3 గంటల కరెంట్ కావాల్నా ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. మండలంలోని మిట్టాపల్లి, కమలాపూర్, నర్సింగాపూర్, రాంపూర్, రాంపూర్ తండా, బీబీపూర్ తండా, బీబీపూర్, యానంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, రూరల్ ఇన్‌చార్జి వి.గంగాధర్‌గౌడ్‌తో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. తొందరపడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ పాత రోజులేనని, కరెంట్ కటకట తప్పదని అన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. రాష్ర్టాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని కోరారు. రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మళ్లీ అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పే మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. ఎన్నికల తర్వాత అర్హులైన బీడీ కార్మికులందరికీ కటాఫ్ డేట్‌ను ఎత్తివేసి, అందరికీ పెన్షన్లు అందజేస్తామని చెప్పారు. రైతుబంధు పథకం ద్వారా ఎకరానికి రూ. 16 వేలు ఇస్తామని సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో పేర్కొన్నారని, దీనితోపాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేయనున్నట్లు తెలిపారు.

### ఆర్టీసీని లాభాల బాటలో నడిపించా..

తాను ఆర్టీసీ చైర్మన్‌గా జీతంతోపాటు టీఏ, డీఏ తీసుకోకుండా ఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేశానని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధర్పల్లి సభలో ఆర్టీసీ కార్మికుల ఉసురుతీశామని చెప్పడం ఆయన అవివేకమన్నారు. 45 ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. ఏఒక్కరి దగ్గర రూపాయి తీసుకోకుండా ప్రజల కోసం పనిచేస్తున్నానని అన్నారు. తన కుమారులు, అల్లుళ్లు కష్టపడి సంపాదించిన డబ్బులతోనే భూములు కొన్నానని చెప్పారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి గ్రామాల అభివృద్ధికి నయా పైసా ఇవ్వలేదని అన్నారు. ప్రజలు తనను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు తేలు గణేశ్, నర్సయ్య, తిరుపతి, నడ్పన్న, గోపు చిన్నూబాయి, జడ్పీటీసీ సభ్యురాలు దాసరి ఇందిరా లక్ష్మీనర్సయ్య, ఎంపీటీసీలు బాలగంగాధర్, సుజాత, సీనియర్ నాయకులు నల్లవెల్లి సాయిలు, నర్సయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శక్కరికొండ కృష్ణ, కుమ్మరి గంగాధర్, సొసైటీ చైర్మన్లు గజవాడ జైపాల్, తారాచంద్ నాయక్, శేఖర్‌రెడ్డి, అమీర్, పద్మారావు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



మిట్టాపల్లిలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు స్వాగతం పలికేందుకు వచ్చిన ప్రజలు

## బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బాజిరెడ్డి సతీమణి వినోద విజ్ఞప్తి



నర్సింగాపూర్‌లో మహిళలకు నమూనా ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న బాజిరెడ్డి వినోద, దీపికా అజయ్

డిచ్‌పల్లి, నవంబర్ 24 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి బాజిరెడ్డి వినోద, చిన్న కోడలు దీపికాఅజయ్ శుక్రవారం ప్రచారం చేశారు. మండలంలోని మిట్టాపల్లి, రాంపూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈవీఎం నమూనాల ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. పదేండ్లలో రూరల్ నియోజకవర్గాన్ని బాజిరెడ్డి గోవర్ధన్ ఎంతో అభివృద్ధి చేశారని.. మరోసారి ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గీత, ప్రధానకార్యదర్శి అల్వాల బుచ్చమ్మ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరికలు



బాజిరెడ్డి జగన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ధర్మారం తండా యువకులు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 24 : మండలంలోని ధర్మారం తండాకు చెందిన 35 మంది యువకులు బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. నగరంలోని బాజిరెడ్డి నివాసంలో పార్టీలో చేరగా.. ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి ఇంటింటా ప్రచారం చేయాలని సూచించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో తండా నాయకులు అశోక్, రమేశ్ ధరిసింగ్, లోకేశ్, నవీన్‌తోపాటు 30 మంది ఉన్నారు.

# బాజిరెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం



రూరల్ మండలం మల్లారంలో ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేస్తున్న సర్పంచ్ నగేశ్, బీఆర్ఎస్ నాయకులు



ఇందల్వాయి మండలం సిర్నాపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ నగేశ్, బీఆర్ఎస్ నాయకులు



జక్రాన్‌పల్లి మండలం మాదాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కుంచాల విమలారాజు, నాయకులు

జక్రాన్‌పల్లి/ నిజామాబాద్ రూరల్/ ఇందల్వాయి / ధర్పల్లి/ డిచ్‌పల్లి/ సిరికొండ, నవంబర్ 24 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో శుక్రవారం ఇంటింటికీ తిరిగి రూరల్‌లో బాజిరెడ్డి గోవర్ధన్ చేపట్టిన అభివృద్ధితోపాటు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. జక్రాన్‌పల్లి మండలంలోని మాదాపూర్, కలిగోట్‌లో ఎంపీపీ కుంచాల విమలారాజు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో సర్పంచ్ కె. చిన్నలింగన్న, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రశాంత్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, కలిగోట సర్పంచ్ చేతనా విజయ్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాయక రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు చిన్న భోజన్న పాల్గొన్నారు.

రూరల్ మండలంలోని మల్లారం గ్రామశివారులో ఉపాధిహామీ పనులు చేపడుతున్న కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను కూలీలకు వివరించారు. బాజిరెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నగేశ్, సొసైటీ మాజీ చైర్మన్ బాల్‌రాజ్, బీఆర్ఎస్ నాయకులు శంకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఇందల్వాయి మండల కేంద్రంతోపాటు గన్నారం, చంద్రాయన్‌పల్లి, సిర్నాపల్లి, నల్లవెల్లి, స్టేషన్‌తండా, మెగ్యానాయక్ తండాలో డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, మండల అధ్యక్షుడు దాసు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ధర్పల్లి మండలకేంద్రంలో ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఉన్న సౌభాగ్యలక్ష్మి, కేసీఆర్ బీమా తదితర పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్దబాల్‌రాజ్, నాయకులు పోతరాజు, సురేశ్, నజీర్, సురేందర్‌గౌడ్, సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, జీయర్ కిశోర్‌రెడ్డి, అబ్దుల్ మాజిద్, చెలిమెల రంజిత్, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్‌లో సీనియర్ నాయకుడు శక్కరికొండ కృష్ణ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామకృష్ణ, ఉపసర్పంచ్ రంజిత్, సొసైటీ డైరెక్టర్ సతీశ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం గంగాధర్, సీనియర్ నాయకులు ఎన్నోళ్ల రాజు, గంగిసాయిలు, మాజీ ఎంపీటీసీ కిరణ్, వడ్ల జనార్దన్, శ్రావణ్, శివ, యూత్ విభాగం వైస్ ప్రెసిడెంట్ కురికెల్లి సురేశ్, విశాల్, కుమార్, పోశన్న, శ్రీను పాల్గొన్నారు.

సిరికొండ మండలంలోని కొండూర్‌లో సర్పంచ్ నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి, బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.